# పాపం... అయ్యోరు

దీపావళికథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ!



## యర్రమిల్లి విజయలక్ష్మి

“వరే... సింపిరా! సూరీడు కాకెక్కుతన్నాడు. ఈ సేపలెండ్లో ఏరాదంట్రా...” గుడిసెలోంచి నల్లమ్మి పురమాయింపు వింటూనే “పొద్దుటాల్నింసీ ఓటే పని ఎంత్సేసినా

అవునే అవుదు' విసుక్కుంటూ గుడిసెలోకి వెళ్ళాడు చింపిరి. 'బడితీసే ఏలవతంది' సణుక్కుంటూనే ఉప్పు చేపలూ రేసిన బాన బరబర ఆరుబయటకు లాక్కొచ్చాడు. చిరిగిన పాత పట్టా ఓటి పరిచి దానిమీద చేపలన్నీ గుమ్మరించాడు. దబదబ చేతుల్తో చేపల్ని అటు, ఇటూ రెండుసార్లు నెరిపి... "అమ్మో.. నేపోతుండ!" అని అరుస్తూనే ఒక్క పరుగుతీశాడు.

"యాడికిరా సిం(ప్రా... లగెత్తుండావు... కాకు లెత్తుకెల్తయి.. క్(రుచ్చుకు నీడ్సుకూకోరా.. ఎదవా!"

నల్లమ్మి అరుపులు గాల్లో కలిసిపోయాయి.

చెలమదగ్గర ఆగి చల్లని నీళ్ళతో కాళ్ళు, చేతులు కడుక్కున్నాడు చింపిరి. బాగా ముందుకు వంగి చిరిగి పేలికలైన నిక్కరుకొసలతో అందినంత మటుకు ముఖం తుడుచుకున్నాడు. కారుతున్న ముక్కు చేత్తో తుడుచుకుంటూ రయ్యిన ముందుకు దూకాడు.


పిల్లలందరూ కలిసి వల్లెవేస్తున్న పద్యం గాల్లో తేలి తేలి అంత దూరాన్నించే వాడి చెవుల్లో దూరి తొందర చేస్తోంది.

"ఆకొన్నకూడె అమృతము
తా గొంచకనిచ్చువాడె దాత..."

మెత్తని ఇసుక తిన్నెలమీద చప్పుడు కాకుండా పరుగెత్తివచ్చి తడికచాటున నక్కాడు చింపిరి. అంత దూరం నుండి ఒక్క పరుగున వచ్చాడేమో చొక్కా లేని గుండెలు ఒగుర్పుతో ఎగిరెగిరి పడుతున్నాయి. ఆ శబ్దం ఎక్కడ పైకి వినిపించేస్తుందో నన్న భయంతో మూతికడ్డంగా చెయ్యివుంచుకుని నిక్కినిక్కి చూస్తున్నాడు. పద్యం చెప్పటమైపోయింది. పిల్లలు ఎక్కం వల్లెవేస్తున్నారు.

రానిచోట ఆపి మళ్ళీ మళ్ళీ చెప్పిస్తున్న ముకుందం మాస్టారి నిశితమైన దృష్టి ఒకచోట ఆగిపోయింది. బడిచుట్టూ కట్టిన తడికసందుల్లోంచి విచ్చుకున్న పువ్వులా ఉన్న తెల్లని రెండుకళ్ళు తొంగితొంగి తననే చూస్తున్నాయి. ఆ చూపులస్పర్శే తనని అటు ఆకర్షించిందని (గ్రహించాడాయన. ఆయన కూడా అ(ప్రయత్నంగా అటే చూస్తున్నారు. చిన్న చిన్న నక్షత్రాల్లా మిలమిల మెరుస్తున్న కళ్ళు (ప్రపంచంలోని అమాయకత్వమంతా దాచుకున్న నిర్మలమైన పసిచూపులు. కుతూహలంతో, ఆశ్చర్యంతో ఇంతింతై తొంగి తొంగి చూస్తున్న కళ్ళు.. ఆ కళ్ళు.. ఈ మధ్య అదే వేళకి రోజూ తనకి ఎదురవుతున్న విషయం స్ఫురణకు వచ్చిందాయనకు. ఏ గొడ్లకాడి కుర్రాడో సీదుకు వచ్చి కూర్చున్నాడనుకున్నాడు.

రెండు సి(ట్రాటలు పాతి పైన రెల్లుకప్పిన సావడి అది. చుట్టూ వెదురు తడికలతో అడ్డుకట్టారు. అది ముకుందంగారి బడి. ముప్పైసంవత్సరాలు బడిపంతులుగా పనిచేసి 'ముసలాడివయ్యావు. ఇక పనికిరావు పొమ్మం'టే పొట్టచేత్తో పుచ్చుకుని బయటకు వచ్చాడు ముకుందం మాస్టారు. ఆయన కోరుకున్నట్లు జీవితం నుండి కాక ఉద్యోగం నుండే ముందు రిటైర్‌మెంట్ వచ్చింది. తొందరపడి ఇల్లాలెప్పుడో తన దోవ తాను చూసేసుకుంది. ఇక పిల్లలు పొట్టలు చేత




పట్టుకుని (బతుకుతెరువుకోసం ఎక్కడెక్కడో, పాట్లు పడుతున్నారు. అరవయ్యేళ్ళు పైబడినా ఆరోగ్యంగానే ఉంటాడు ముకుందంగారు. ఆరోగ్యం బాగుండటం వల్ల కడుపుసిండే మార్గం కరువైనా ఆకలి ఉంది. విద్యా సదుపాయం లేని ఆ వాడలో బడి పెట్టి పదో, పరకో సంపాదించుకోమని ఎవరో (శ్రేయోభిలాషి సలహా ఇస్తే... ఇలా స్థిరపడ్డాడు. మొదట్నించీ ఆయనకు (ప్రియమైందీ, చేతనైందీ పిల్లలకు చదువు నేర్పటమే.

చూసి... చూసి "తడికవతల ఎవరో ఉన్నారు చూ(డా అబ్బాయ్! యానాదీ!" అని ఓ విద్యార్థికి చెప్పాడాయన.

"ఓరారు?" అని అరుస్తూ ఆ కుర్రాడు బయటకు వచ్చేసరికే తడిక చాట్నించి చటుక్కున లేచి లగెత్తాడు చింపిరి.

"తానేగందా సదూకుంతన్నాడని... పెద్ద...గొప్ప యానాదిగాడికి!" అంతదూరం పోయాక ఆగి వెనక్కు... బడివంక చూస్తూ అనుకున్నాడు చింపిరి

✳ ✳ ✳ ✳

పొద్దుగూకే వేళ గుడిసెముందు చెట్టు కింద దిగులుగా కూర్చున్న చింపిరి ఉండుండి "అమ్మ... నే సదూకుంతనే" అనేసరికి నల్లమ్మి విస్తుపోయింది. వాడంటున్నదేమిటో చప్పున అర్థంకాక అయోమయంగా చూసింది. చిటపట లాడుతున్న సర్వేపుల్లల మంట ఎగదోసి చట్టిలో గంజి కలబెడుతూ "ఎ(టా. ... ఏటన్నావురా... సిం(ప్రయ్యా!" అడిగింది ఆశ్చర్యంగా.

చింపిరి తల్లిదగ్గరకు వచ్చి వీపుమీద వాలి మెడచుట్టూ చేతులు పెనవేసి ఉయ్యాల ఊగుతూ "నాను సదూకుంతానేమ్మా..." అన్నాడు గోముగా. ఎ(రగా మెరుస్తున్న చితుకుల మంటవెలుగులో వాడి చిన్న చిన్న లొట్టకళ్ళలో మెరుస్తున్న ఆశ నల్లమ్మి కంటబడి కలవరపరిచింది. వాణ్ని తన వీపుమీంచి పక్కకు లాగుతూ తన చుట్టూ పెనవేసుకున్న పసిచేతుల్ని విడిపించుకుంటూ "అగ్గికాడ సెతుర్లేందిరా ఎ(రెదవ. ఉండాడ" అదిలించింది. ఈసారి తల్లి కొంగుచ్చుకు లాగుతూ. "అయ్యోరికాడ నానూ సదూకుంతనే" గునుస్తున్నాడు చింపిరి. ఆ చిన్నవాడి కోరిక, కొండంత కోరిక తెలిసింది తల్లికి. తన ధోరణిలో "ఎ(టా! సదూకుంతనంతవా? కుర్నాయాల! సదూకోతనంటే సెతుర్లనుకుంతన్నవేం(రా. కూటికి లేనోళ్ళం. మనకి సదువే(టా... ఎ(రెదవ... ఎ(రెదవాని.. గంజితాగి తొంగో....పా" అంటూ వేడివేడి గంజి సీవెండి గిన్నెలోకి వంచింది.

చింపిరి కదల్లేదు. మొరాయించినట్లు అట్టే సలబడిపోయాడు.

"నెలకోపాలి అయిదు రూపాలిత్తే సాలంటే పంతులయ్యోరికి! సీనయ్య చెప్పిండు. ఆడూ సదూకుంతన్నాడే ఆడ...!" గారాలుపోతూ ముద్దుగా కొసురుతున్నాడు.

"ఓలమ్మో... అయిదు... రూపాలే" నల్లమ్మి గుండెలమీద చెయ్యేసుకుని గుడ్లు మిటకరించింది "అయిదు రూపాలిత్తే సాలంట... సదూకుంతడంట... నీ కొడుకు! ఇగో... [illegible] ఉంటన్నావా... [illegible] అంట" [illegible]

వేసుకుంటున్న మగడికి ఫిర్యాదుచేసింది నల్లమ్మి.

ఇందాకట్నించి కొడుకుపేచీ చూస్తూ

ఐ....దు రూపాలంటె.... మాట్లంట్రా...

ఎంత కష్టపడితే వత్తది...ఐ...దు రూపాలు... వరే సెంద్రా... పెద్దోళ్ళ పిల్లలిగ్గాని... మన సుంటోళ్ళకి సదూలెంట్రా పిచ్చెదవ... సేపలమ్ముకుని బతికేటోల్లం... ఇయ్యన్ని మనకేంట్రా.. పొద్దోయింది గంజితాగి తొంగో...'' పిచ్చియ్య నిరుత్సాహంగా నవ్వుచెప్పబోయాడు.

చింపిరికేం తోచలేదు చిన్నబోయిన ముఖంతో అయ్య చెప్పిన మాటలు వింటున్నాడు. ఐదు రూపాయలు కాదుకదా అయిదు పైసలు కూడా కంటచూసెరుగడు వాడు. ఐదు రూపాయలంటే ఎంతో వాడికి తెలియదు. గూడెంలో కాస్త ఉన్నోళ్ళ పిల్లలు పంతులయ్యకాడ సదూకుంతన్నరు. ఆల్లడిగితే సెప్పిన్రు నెలకోతూరి అయిదు రూపాలిచ్చుకుంటారని ఎట్టాగైనా అయ్యని, అమ్మని వప్పించి తనూ బళ్ళో చేరి అక్షరాలు దిద్దాలని వాడికెంతో కోరికగా ఉంది క్రింద కూలబడి ఇసుకలో పుల్లాట ఆడుతూ ముద్దు ముద్దుగ మారాం చేస్తున్నాడు ''నెలకోతూరే గదంతే... ఇద్దూరేమ్మా...''

''ఒరే ఎదవ నాయాలా? ఇదే ఆలపనంట్రా నీకు!...! సెప్తంటె ఇనుకోవేందిరా బుల్లోడా... బళ్ళో కూసుంటే బొజ్జెట్టా నిండుద్దిరా... పిచ్చెదవా...'' పిచ్చియ్య కొడుకుని మందలించాడు.

చింపిరెప్పుడూ 'ఇదికావాల'ని 'అదికావాల'ని పసికోరికలతో అమ్మని అయ్యని వేధించడు. పది పైసలెట్టి ఐసుపుల్ల కొనిమ్మని కూడా అడగడు. గంజిలేకపోయినా బొజ్జనిండా నీళ్ళుతాగి బజ్జోటం వాడికి ఉగ్గుపాలనాడే తెలిసింది. కష్టం చెయ్యటంలో అయ్యకీ, అమ్మకీ తనూ సాయపడాలని బుడిబుడి నడకల ప్రాయంలోనే గ్రహించాడు.

''వసెదవెప్పుడూ నోరిప్పి ఏటీ అడగడు. అట్టాటిదీ సద్దెసదూకుంటానని గోలసేత్తన్నాడు మాటలంటే... నల్లమ్మి... సదూ సెప్పింసటం'' పిచ్చియ్య కొడుకు లేకుండా చూసి ఆడదాని దగ్గర బాధపడ్డాడు

''ఆ... పసోడు ఆడే మాట్లకేంలే... మనతావతు నూసుకోద్దేటి... పలకా. బలపాలు.. పుత్తకాలు.. ఓ లెప్పా మాట్లేటి..!

చింపిరి మనసునిండా అంతులేని నిరాశ అయ్య, అమ్మ మీద ఎంతో కోపం....! బుడ్డోడా... బుడ్డోడా. అంటూ పాణవెట్టారు. కూసింత డబ్బులిచ్చి అయ్యోరి బడికి పంపమంటే 'ఓ...లమ్మో' అంతరు! ఎంత బుజ్జగించినా, బతిమాలినా గంజిమెతుకైనా ముట్టకుండా అలిగి నిద్రకుపడ్డాడు • అయ్య, అమ్మల మనసులోని కలవరం వాడికి తెలియదు. పసివాడి దగ్గర తమ హీన స్థితిని విడమరచి, వివరించలేని వాళ్ళ అసహాయత వాడి పసిమనసుకి అందదు. కలత నిద్రలో రాత్రంతా కలలే వాడికి! అయోరి దగ్గర కూర్చుని అక్షరాలు దిద్దుకుంటున్నట్లు— పిల్లలందరితో కలిసి 'సరస్వతీ నమస్తుభ్యం' ప్రార్థన చెప్తున్నట్లు.

''...ఈడెవ్వారం ఇసిత్తరంగుందయ్యో...! బేగి సాగరా... ఎదవకాన...! పాసిపనాసీస మవుద్ది. ఆ యమ్మ సిటిపిట్లాడుద్ది'' పొట్టలుపడిన సత్తు కారీరూపు కుంటూ గుడిసెముందు తచ్చాడుతున్న కొడుకుని తొందరచేసింది నల్లమ్మి. ఉప్పుచేపల మూట భుజాన వేసుకుని బారెడు, బారెడు అడుగులేసుకుంటూ ముందు పోతున్నాడు పిచ్చియ్య. సన్నగా, బారుగా వంగిన సర్విబొంగులా ఉంటాడు పిచ్చియ్య. మట్టికొట్టుకొని అలావుంటుందో మరి అసలా వంటి రంగే అంతో.. ఎండిన నల్లరేగడి బురదలా ఉంటుంది ఒళ్ళు. ఆ వంటి మీద ఏ కాలంలోనైనా సరే మాసి పీలికలైన మూరెడు గోచీపాతే ఉంటుంది పీకేసిన తాటి పీచులాటి ఎండిన చింపిర జుట్టు. లొట్టకళ్ళు, చప్పిడి ముక్కు మొద్దు పెదాలు... చితికిన బతుక్కి ప్రతిరూపమే...

''అయ్య పోతుండాడు... వత్తన్నావా... నేదా...'' తలుపులావున్న తడిక కొసతోకట్టి కొడుకు వంక చూసి గదిమింది నల్లమ్మి.

''వత్తన్నాగా!'' అని సణిగి అయిష్టంగా కదిలాడు చింపిరి కాళ్ళీడ్చుకుంటూ ఆగిపోతూ... అడుగులేస్తూ గునుస్తూ బలవంతంగా అయ్యనీ అమ్మనీ అనుసరిస్తున్నాడు.

రెండు మైళ్ళు అలా నడిచి వాళ్ళు ముగ్గురూ మార్కెట్ దగ్గరకు వచ్చేసరికి తూరుపున వేకువ పువ్వు అప్పుడప్పుడే విచ్చుకుంటోంది. పిచ్చియ్య అక్కడ ఆగి నల్లమ్మి నెత్తిన ఉన్న చేపల తట్ట అందుకున్నాడు ''ఉప్పేసలెండ్లో ఏయండ్రో'' అని మార్కెట్‌కి వెనుకతట్టు పొతున్న తండ్రి దగ్గరకు పరుగున వచ్చి ముఖమెత్తి అయ్య ముఖంలోకి ఆత్రంగా చూస్తూ ''అయ్యా బడికి పోద్దా..'' ఆశగా అడిగాడు. పిచ్చియ్య విన్నాడో లేదోగాని ''బేగి పొండసే... పనికి!'' అంటూనే వెళ్ళిపోయాడు.

'ఈ అయ్యెప్పుడూ ఇంతే... మాటే ఇనుకోడు....' స్వగతం చెప్పుకుని నిరుత్సాహంతో నీరసంగా అమ్మవెంట నడుస్తున్నాడు చింపిరి.

నల్లమ్మి బక్కగా పీలగా మూడులా ఉంటుంది. చిరిగి వెలిసిన పాతకోక... నల్లమ్మి వంటి మీద రయిక ఉండదు. చింకిరికొప్పులో ఎప్పుడూ ఏవో పిచ్చిపూలుంటాయి. చేతులనిండా, మాసిపోయిన రంగురంగుల మట్టిగాజులు. మెడలో దొంతర్లుగా రకరకాల పూసల పేర్లు చిన్నినుదుటిమీద అరచెయ్యంత కుంకం బొట్టు. కళ్లనిండా పులిమిన కాటుక. గాజుల గలగలలతో పూసల పేరుల సందడి... ఇత్తడి మట్టెలు, కడియాల సవ్వడి అర్థంకాకుండా చప్పుడు చేస్తూ నల్లమ్మి హడావుడిగా పోతుంటే ఆ వేగాన్ని అందుకోవాలని చిన్న చిన్న అడుగులతో పరుగుతీస్తూ రొప్పుతూ చింపిరి

## రావ్ షా స్మృతి..



జార్జ్ బెర్నార్డ్ షా శిష్యుడిగా దర్భా వెంకట్రామ శాస్త్రి తన పేరు రావ్ షాగా మార్చుకున్నారు. ఎక్కువమందికాయన అభిసారిక సంపాదకుడిగా తెలుసు. తొలి అభ్యుదయరచయితల సంఘంలో ఆయన అభ్యుదయకవిత్వం వ్రాశారు. రావ్ షా గారికి సామర్లకోట నుండి వెలువడే 'కళాకేళి'తో ప్రారంభ దశలో గట్టి సంబంధముండేది. 'మరణాంతాని వైరాని' అనుకోకుండా రావ్ షా, గోదావరి శర్మల సంతాపసభకు ఊర్లో ఉండి ఆవంత్స సోమసుందర్ రాకపోవడం పలువురికి దిగ్భ్రాంతి కలిగించిందని శ్రీ ఫణికుమార్ చెప్పారు. రావ్ షా కుమారుని పేరు పూషా. రావ్ షా శ్రీమతి శిరీషగారు కొంతకాలం క్రిందటే కాలధర్మం చెందారు. శిరీష గారి పేరుమీద ఒక సువర్ణపతకాన్ని ఏటా ఒక ప్రముఖ సాహిత్య కారునికి ఇవ్వాలని నిర్ణయించి ఏ బహుమతులు సన్మానాలు అందుకోవడానికి ఇష్టపడని శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారిని ఒప్పించి ఆయనకు ఇచ్చారు.

రావ్ షా న్యాయదర్శనం గురించి సాధికారికమైన సరళ గ్రంథాన్ని వ్రాసి ప్రకటించారు. అలాగే వాత్స్యాయన కామసూత్రాలు, ఇంకా సెక్స్ సమస్యల మీద ప్రశ్నోత్తరాలకు సంబంధించిన పుస్తకాలు కూడా ప్రకటించారు. ఇటీవల రావ్ షా హేతువాదం మీద ఒక మంచి గ్రంథాన్ని వ్రాసి చార్వాకుని నుంచి నేటి దాకా ప్రకటించారు.

ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ 63 ఏళ్ల వయసులో ఇటువంటి మరణం సంభవించినందుకు సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

—పి.

బక్కచిక్కి ఎండిపోతున్న వేరుమొలకలా..

తల్లి కలోరిళ్ళలో పాచిపని చేస్తుంటే— చింపిరి వాకిళ్ళు చిమ్మి నీళ్ళు చేది సాయం చేస్తుంటాడు. కసు కసు కసువూడుస్తున్న చింపిరికి మనసు మనసులో లేదు. వాడి ఆలోచనలనిండా అయ్యోరి బడే...!

* * * *

తడిక వారగా ఇసుక మేట మీద కూర్చుని తదేకంగా సందుల్లోంచి చూస్తున్నాడు చింపిరి. చిన్న చాప మీద పంతులు గారు మఠం వేసుకు కూర్చున్నారు. వడిలిన పండుతమలపాకులా ఉన్నాడాయన. నుదుట విభూతిరేఖలు, మెడలో అరగిన రుద్రాక్ష పేరు. చిన్న అంగవస్త్రం భుజాన ఉంది. పిల్లలకు చదువు చెప్తూనే నూలు వడుక్కుంటున్నాడు. పక్కన చిన్న బెత్తంపుల్ల కూడా ఉంది. పిల్లలల్లరి చేస్తే భయం చెప్పటానికి పంతులయ్య వల్లెవేయిస్తున్న పద్యాలు చింపిరి చెవులకు ప్రణవనాదాల్లా వినిపిస్తున్నాయి. వాడి దృష్టంతా పంతులుగారి మీదే ఉంది. రెప్పార్పితే ఏ అద్భుత దృశ్యం పోగొట్టుకుంటాడో అన్నట్లు అనిమిషుడై చూస్తున్నాడు 'అయ్యోరింత మందికి సదూ సెప్తన్నరు గందా నాకూ సెప్పకూడదా... ఎంతుకు సెప్పరేంతి... అయి..దు రూపాలిత్తేసక్కంగ సెప్తరు. ..మరయ్యకాడ పైసల్లేవుగదా!' అనుకుంటుంటే వాడి పసి మనసు నా రాశతో కృంగిపోతోంది.

"ఎవ్రరా.. ఆ తడిక దగ్గర....? ఇలారా... నిన్నే"!

ఆలోచనల్లో మగతగా కూలబడి ఉన్న చింపిరి ఉలిక్కిపడ్డాడు. అకస్మాత్తుగా మేఘం గర్జించినట్లనిపించి— త్రుళ్ళిపడి లేచాడు. ఆ గొంతు అయ్యోరిదేనని గ్రహించి... కలవరపడుతూ పారిపోవాలనుకుంటుండగా ఆయనే గుమ్మందాకా వచ్చి... 'రా.. ఇలా లోపలికి...!' అన్నాడు.

చింపిరి గుండె దడదడ లాడింది భయం, భయంగా చూస్తూ 'ఓరు... నో...నా!?' అన్నాడు గుండెల మీద చెయ్యేసుకుని 'ఊ...నువ్వే... రా....ఇల్లా'' అనేసరికి మరి పారిపోలేక. బిక్కుబిక్కుమంటూ వచ్చి గుమ్మంలో ఒదిగి నించున్నాడు. లోపలికి రమ్మని చేత్తో సైగచేసి... కళ్ల జోడు సర్దుకుంటూ 'ఎవ్రరా అబ్బాయి! నువ్వు...' ఒక్కచూపులో వాడ్ని ఆపాదమస్తకం పరికిస్తూ అడిగాడాయన.

సన్నగా ముళ్ళమోదులా ఉన్నాడు. ఎక్కడా కండనేది లేని నల్లని వంటిలోంచి ఎముకలు కనిపిస్తున్నాయి. మట్టికొట్టుకున్న కాళ్ళపైన, మోకాళ్ళవరకూ చిరిగి పీలికలైన ఖాకీనిక్కరు, వదులుగా వ్రేలాడుతోంది. ఆచ్ఛాదన లేని వాడి చిన్నగుండె అర్భకంగా పల్చగా కనిపిస్తోంది. ఎండుగడ్డిలా ఉన్న గుబురుతల నీరు కారుతున్న ముక్కు. దుర్బలంగా పుల్లల్లా ఉన్న రెండు చేతులూ కలిపి పిడికెళ్ళు ముడిచి గడ్డం క్రింద ఉంచుకుని బెదురుబెదురుగా పులుకుపులుకు చూస్తున్నాడు. వాడి బెదురుచూపుల మాటున ఏదో తెలియని విస్మయం, ఆరాధన, తొణికిసలాడుతున్నాయి.

'తడికసాట్నించిసి తొంగిసూత్తన్నానని అయ్యోరు తంతాడేమో' అని జంకుతూ తలవంచి కళ్ళుపైకెత్తి దిగులుదిగులుగా చూస్తున్నాడు.

"ఊ నీ పేరేవిటి?'' ఆయన గొంతు మెత్తగా, ప్రేమగా వినిపించింది. 'అయ్యోరు మంచోరే'నని సెట్టేసాడు చింపిరి. ధైర్యం వచ్చింది. మళ్ళీ అడిగించుకోకుండా.. నోనా... సిం.ప్రి... సింప్రయ్య... మా అయ్య పిచ్చియ్య... మా యమ్మ నల్లమ్మి...'' అంటూ గుక్క తిప్పుకోకుండా పరిచయం చేసుకున్నాడు.

"ఏం చేస్తాడు మీ అయ్య?''

క్షణం ఆలోచించి "ఓరు మా.. య్యా... సంద్రంలో సేపలట్టి... గుంత మార్కెట్లోకెత్తుకెల్తడు. సేపలమ్ముత్తాడాడ. మాయమ్మ పాసిపని సేసుద్ది. నాను సేత్త...''.. గడ్డం క్రింద నుంచి చేతులు తీసి, గుండెలమీద కట్టుకుని గొప్పగా, వినయంగానే చెప్పాడు.

"ఎందుకు... అక్కడ కూర్చుంటావు? చదువుకోవాలని ఉంటే లోపలకొచ్చి కూర్చో...'' దయగా, మృదువుగా అన్నాడాయన. వాడ్ని చూస్తుంటే ఆయనకు జాలివేస్తోంది. 'పిచ్చిపిల్లాడు! చదువుకోవాలని ఎంత కోరికో పాపం''

చింపిరి ఊహించని వరం ఇది. కళ్ళింకింతచేసి. అద్భుతంగా, ఆశ్చర్యంగా, భయంగా, ఆనందంగా రకరకాల భావాలు చూపులో ఒలకపోస్తూ... "ఏడ..? నోనా... ఈడ కూసోనా... మా యమ్మ దబ్బులీనంది గా మాకాడ దబ్బుల్లేవంత...'' అన్నాడు చప్పున.


మాస్టరు చల్లగా నవ్వి "ఫరవాలేదులే... వచ్చి చదువుకో ఏం....'' అనేసరికి చింపిరి ముఖం ఆకాశమంతైంది. చూపుల్లో నక్షత్రాలు మిలమిలమెరిసాయి నల్లని ముఖంలో మరింత తెల్లగా గవ్వల్లా మెరుస్తున్న పళ్ళికిలిస్తూ 'అట్లాగె' అన్నాడు ఆనందంతో తడబడిపోతూ.

ఆనాటి నుండి చింపిరి ముకుందం మాస్టారి శిష్యుడయ్యాడు. అయ్యోరే వాడికి పలకా, బలపం ఇచ్చారు. ఆయన శిష్యుల్లో తొంభైశాతం చింపిరి లాంటి వాళ్ళే! భుక్తికోసం బడి పెట్టినా పదిరూపాయలు కళ్ళచూడటం గగనమైపోతోంది. వాళ్ళిమ్మకోలేరని ఆయనకు అర్థమైంది. అయినా ఆ బడిని మూసి భవిష్యత్ కోసం తపనపడుతున్న ఆ చిన్నారులని వదిలి పోలేక పోతున్నాడాయన.

రోజు రోజుకీ చింపిరి మనసులో అయ్యోరి పట్ల అభిమానం భక్తి పెరిగిపోతున్నాయి. తోటి పిల్లలతో శ్రద్ధగా అక్షరాలు దిద్దుతున్నాడు. అంకెలు వల్లెవేస్తున్నాడు. వాడి పసి హృదయంలో అయ్యోరి ముద్ర వెంతో గాఢంగా పవిత్రంగా పడింది.

* * * *

# చిటికెలు



అవకాశం నాది
అవసరం నీది
అది అయ్యాక
అవకాశం నీది
అవసరం నాది!

నల్లకోటు క్రింద
నల్లడబ్బు నీడన
న్యాయం దాగిపోతే
రక్తం తాగే పులులకు
స్వేచ్ఛ ఇంకెందుకుండదు?

నోరు తెరిస్తే కోట్లు
అయినా సగంలోనే ఆగుతాయి ప్రాజెక్టులు!
అప్పుకోసం హస్తాలు చాచాల్సిందే
ఎంతో ప్రగతి అని మొత్తుకున్నా
ఇందులోనే మన ప్రగతి అన్నది
నిజమన్నా!

వి. సువర్చలారాణి

# గోదావరిశర్మ సంస్మరణ



గోదావరిశర్మ తన కవితా సంకలనాన్ని సామర్ల కోట రావ్‌షా గారి ప్రెస్‌లో అచ్చు వేయిస్తున్నారు. ఆ సంకలనానికి ముఖచిత్రం శీలా వీర్రాజు గారు వేసి పంపారు. రావ్‌షా గారి ప్రెస్ పేరు 'ధర్మచక్రం'. మద్రాసులో ధనికొండ హనుమంతరావుగారి క్రాంతిప్రెస్ వలే సామర్లకోటలో రావ్‌షాగారి ధర్మచక్రం ప్రెస్ సాంకేతికంగా అన్ని విధాలా చాలా మంచిప్రెస్ అని పేరు తెచ్చుకుంది. రాజమండ్రిలో ఏదో మహిళా కళాశాలలో పుస్తకప్రదర్శన జరుగుతోంది. ఆ పుస్తకప్రదర్శనకి సామర్లకోట నుంచి గోదావరి శర్మ వెళ్ళాలనుకున్నారు. అప్పుడు రావ్‌షా 'నేను కూడా వస్తాను, మనిద్దరం నా కారులో కలిసి వెడదాం' అన్నారు. తీరా రాజమండ్రి చేరుకొన్నాక పెద్దగా ట్రాఫిక్ ఏమీ లేని రోడ్‌లో ఆర్‌టిసి బస్సు రావ్‌షా గారి కారును ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో అక్కడికక్కడే రావ్‌షా, గోదావరిశర్మ, గుర్తుపట్టలేనంతగా నజ్జు నజ్జయి మరణించారు. (8 ఫిబ్రవరి 1990)

శ్రీ కె.గోదావరి శర్మని చెట్టు ఇస్మాయిల్ కవి గారు విజయవాడ తీసుకువచ్చి నాకు, శ్రీ నండూరి రామ్మోహనరావుగారికి పరిచయం చేశారు. తదాదిగా గోదావరిశర్మగారి కథలు, కవితలు, అభిప్రాయాలు, లేఖలు, చిన్నచిన్న వ్యాసాలు అప్పుడు నేను ఎడిట్ చేస్తున్న వారపత్రికలో వచ్చేవి. శర్మగారి ప్రత్యేకత ఏమిటంటే ఆయన ఎక్కడకు వెళ్ళినా శ్యామలగారిని అంటే వారి సతీమణిని తీసుకెళ్లేవారు. అందరికీ పరిచయం చేసేవారు. ఇంట్లో కూడా అన్ని పనులూ కలిసే చేసుకుందాం, అని ఎంతో కంపెనీ ఇచ్చేవారు. అలా ఆవిడ ఎమ్.ఎ ఇంగ్లీష్ లిటరేచరు చేసి ఆయనకు సహధర్మచారిణిగానే కాక శిష్యురాలిగా కూడా జీవించింది. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు.

ఇటీవల ఆయన చెట్టు ఇస్మాయిల్ గారి షష్టిపూర్తిసభకు హైదరాబాద్ వచ్చినప్పుడు ఉదయం కార్యాలయానికి వచ్చారు. ఆయన సెంట్రల్ యూనివర్శిటీలో సెంటర్ ఫర్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ అండ్ ట్రాన్స్‌లేషన్ స్టడీస్ అని ఒక శాఖ ప్రారంభించారు. అందులో పోస్టుకి శర్మగారు దరఖాస్తు చేశారు ఇంటర్వ్యూ కోసం నిరీక్షిస్తున్నారు. 'విరించి కృతమెబ్బంగిన్ ప్రవర్తింపనో మరి' అని రాశారు. చివరికి ఇలా ఆయన జీవితం పరిసమాప్తిచెందింది. కాకినాడ లాంటి ఊరులేదు, కాకినాడ వదిలి ఇక్కడికెందుకు రావడం అన్నాన్నేను. పైకి కన్పించ నంతటి జ్ఞానం ఉన్నప్పటికీ ఆయన వినయ సంపన్నత ఆయన్ని కమ్మేసింది.

శ్రీ గోదావరి శర్మ శ్రీకాకుళం జిల్లా చాపర గ్రామంలో 1954లో జన్మించారు. చదువు బిఎస్సీ. ఎమ్.ఎ ఆంగ్ల సాహిత్యంలో పిహెచ్‌డి చేశారు. కాకినాడ పి.జి సెంటర్లో లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆయన 'గోదావరి గలగలలు'

'ఆన్ ది బ్యాంక్స్ ఆఫ్ నాగావళి'

అనే ఇంగ్లీషు పుస్తకం ప్రకటించారు. దాదాపు వంద కథలు, రెండు నవలలు, వ్యాసాలు, అనువాదాలు పుస్తకసమీక్షలు అనేక పత్రికలలో వచ్చాయి

కథలకు అనేక బహుమతులు గెల్చుకున్నారు. వరద హస్తం' అనే కథకు ఉదయం నవతరం వారపత్రికలో బహుమతి గెల్చుకున్నారు. ఈ దుఃఖసమయంలో వారి కుటుంబానికి ఉదయం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది.

—పి.

"వారె... సింప్రా... నే పన్లోకి పోతుండగానే.. నూ బూతిని బల్లోకెల్లు..." అని నల్లమ్మి పనికెళ్ళింది.

చింపిరి కారోజు చాలా ఆనందంగా ఉంది పోరగా, పోరగా ఇన్నాళ్ళకియ్యాల సంద్యాయాపడం సేసిందమ్మ.. అయ్యోరికి కూడదంట! ఎందుకీకూడదూ? తిన్నంటది... ఎంత కమ్మంగ, రుసిగ వండుద్దమ్మ... ఇత్తె ఎందుకు తిన్ను... అయ్యోరికేటీలేదు నాను.. ఇయ్యాలియ్యాల్సిందే....


నోరూరి పెదాల చివర్నించి కారుతున్న లాలాజలం తల పక్కకువంచి భుజంగూడుతో తుడుచుకున్నాడు. అటువంటి ఆహారం వాళ్ళకెప్పుడో కాని లభించదు. ఇంట్లో తల్లి ఎప్పుడన్నా రొయ్యల పులుసో చేపల కూరో వండితే అయ్యోరికియ్యాలని వాడి కోరిక. ఇంతవరకూ తీరనే లేదు. 'అయ్యోరు తనకాడ్నించి పైసుచ్చుకోకుండా వుత్తినే సదూ సెప్తుండారు. ఎంతో ప్రేమగా, సక్కగా సెప్తారు. వచ్చీదాక మెల్ల, మెల్ల ఇనుక్కోకండ సెప్తరు. అట్టాటయ్యగోరికి తానేటీ గల్దు?' ఆలోచిస్తూ చట్టిలోని కూర మూడు భాగాలు

చేశాడు. రెండు భాగాలు అయ్యకీ, అమ్మకీ ఉంచి.... మూడో భాగం అడ్డాకులో వేసి మూటకట్టాడు. పైన పాతకాగితం ముక్కోటి చుట్టబెట్టి— రెండు చేతుల్తోనూ పదిలంగా పట్టుకుని పరుగున చిటికెలో బడి దగ్గరకు వచ్చాడు.

పిల్లలందరూ అన్నాలకు ఇళ్ళకు వెళ్ళాక, తడిక చేరవేసి వెనుకతట్టు పంచలోకి వచ్చారు ముకుందం మాస్టారు. కుండలోని చల్లని నీళ్ళు చెంబునిండా తీసుకుని తాగుతుండగా 'అయ్యోరూ' అంటూ రొప్పుతూ గాలిలా దూసుకు వచ్చాడు చింపిరి.

"ఏరా చింపిరయ్యా...నువ్వింకా అన్నాని కెళ్ళలేదూ... ఏంకావాలి?" అని పలకరించాడాయన అప్యాయంగా.

చింపిరి మాట్లాడకుండా ముందుకు వచ్చి కొస్త



ఎలక్ట్రిక్ ట్రయిన్ ఇంకా రాలేదు.

ఆలస్యానికి కారణం ఏమిటి? గట్టిగా అడుగుతున్నారు ప్రయాణీకులు.

'ఈ విషయంలో నేను పవర్‌లెస్' నవ్వుతూ చెప్పాడు స్టేషన్ మాస్టర్.

—భమిడిపాటి శారదా వెంకటేశ్వర్ రావు, చందానగర్

ఏకంగా వేలపెద చేతిలో ఉన్న చిన్ని పొట్లం ఉంచాడు.

"ఏమిటా అది?" అడిగాడాయన విస్మయంగా.

'కారయ్యోరూ... సందువాయావడం సేసిం దియ్యాల మాయమ్మ..." అమాయకత్వం తప్ప మరో భావంలేని వాడి పసిముఖం నిండా వెన్నెల్లా నవ్వు..! మనసునిండా తృప్తితో నిండిన సంబరం... "తీసుకోండయ్యోరూ..." అంటున్న వాడి చూపుల నిండా గౌరవం, భక్తి ప్రేమ చూసిన మాస్టారి గుండె బరువెక్కింది 'వీడందరిలాంటి పిల్లాడు కాదు... ఎందుకు వీడికి తనమీద ఇంత ప్రేమ!'

ఆతురత ఆనందం భయం ఉద్వేగం పోటీలు పడి తడబడి పోతున్న వాడి తీరు చూస్తుంటే ఆయనకు జాలి, అనురాగం పొంగుకు వచ్చాయి. చప్పున ఏమనాలో తోచలేదు 'ఈ పసివాడికేం చెప్పాలి... ఎలా చెప్పాలి..? సున్నితమైన ఆ లేత మనసు నొచ్చుకోకుండా ఎలా కాదనాలి...? హృదయమంతా ఆ చూపుల్లో నిలుపుకుని చూస్తున్నాడే... వాడ్నెలా కాదనటం' అనుకుంటే ఆ వృద్ధుని కళ్ళలో సన్నని నీటిపొర నిలిచింది. వణుకుతున్న మెత్తని స్వరంతో... "నా భోజనం అయిపోయిందిగా చింపిరయ్యా... నువ్వుపోయి తినిరా" అన్నాడెల్లాగో గొంతు పెగల్చుకుని. ఆయన అంతరంగం ఆరాటపడింది. పవిత్రమైన కాంతిపుంజాల్లా వెలిగే చూపులు కలతచెందాయి. ప్రశాంతమైన ముఖకళ చెదిరి మ్లానమైంది. గంభీరమైన ఆయన తీరులోనే వేదనతో కూడిన కదలిక కనిపించింది.

'అయ్యో రబద్దం సెప్తండారు ఆమికవే సెప్తంది కూడుతిన్లేదని. ఇస్కూలు ఇప్పుడేగా వదిల్రి ను' చింపిరి కళ్ళలో నీరుతిరిగింది 'అయ్యోరు పెద్దోర్రా ఎదవా నీసు తిన్రారు.. తప్పు' అన్న తల్లిమాటలు వాడిగమనసులో మెదిలాయి 'తాను తప్పు సేసిండు... అయ్యోర్ని బాదపెట్టిండు' ఏమీ చెప్పలేక విషణ్ణవదనంతో నిలబడిపోయాడు చింపిరి. సన్నని ధారలుగా బుగ్గల మీదకు నిశ్శబ్దంగా జారుతున్న కన్నీటితో వివరించలేని ఆ పసిహృదయం కళ్ళకు కట్టింది.

'నువ్వు ప్రేమతో నిర్మలమైన మనసుతో నా కోసం తెచ్చింది స్వీకరించలేక పోతున్నందుకు నేనేడవాలిరా... నియమాలను ప్రాణం పోయినా వదులుకోలేని నా అశక్తతకు నే నేడవాలిరా. అమాయకమైన నీ మనసును నొప్పించినందుకు నే నేడవాలిరా' అని లోలోపల చెప్పుకున్నారు మాస్టారు. ఆయన కళ్ళలో తడి కళ్ళలోనే ఇంకిపోయింది. గంభీరంగా నవ్వి "బాబూ.... చింపిరీ..! నువ్వు బాగా చదువుకోవాలిరా... నీకు చక్కగా చదువొస్తే నాకెంతో ఆనందం.. అదేనురా నువ్వు నాకు ఇచ్చే బహుమతి..." అంటూ దగ్గరకు తీసుకుని లేతబుగ్గల మీదకు జారుతున్న కన్నీరు లాలనగా తుడుస్తూ బుజ్జగించారు.

* * * *

# గోదావరి గలగలలు

## దంపతులు

ఆవిడ బొద్దుగా గ్లోబులా ఉంది
అతగాడు పలచగా మేప్ లా వున్నాడు
ఉభయులూ షేరేది ఒకే ప్రపంచం

## గ్రహణం

"వాళ్ళంటారు
గర్భిణీ స్త్రీ గ్రహణం పట్టిన
చంద్రుణ్ని చూడగూడదని
రాహువు గర్భంలో ఉన్న శిశువుకి
గ్రహణం బొర్రి కలిగిస్తాడని.
కానీ ఇప్పటి కుర్రాళ్ళు..."
అని గొణుగుతాడు
కుందేలు పెదవుల్లాటి
నోటితో తాతయ్య
చంద్రబింబంలాటి
ముఖంతో పుట్టిన పాప
ఇలా అడిగింది
"ఎందుకు? తాతా
నీ మూతికి గ్రహణం పట్టిందా? అని"

## పేపర్ వెయిట్

మృదువుగా
అమ్మాయి చెంపలా
బట్ డెడ్
కాలిన కపాలంలా

## బంధుత్వాలు

ఇరుగు పొరుగు స్త్రీలంతా
వదినలవుతారు ఒకరికొకరు (సిస్టర్స్ ఇన్ లా)
కేవలం సిస్టర్స్ అయితే
సమస్యలుంటాయి 'లా' కలితంగా

—గోదావరిశర్మ

"ఏట్రా సింప్రా.. అట్టాగున్నావు? కూడు తిన్నావా నేదా?" బుగ్గల క్రింద చేతు లేసుకుని చెట్టుకింద ఉలుకుపలుకు లేక అట్టే దిగాలుగా ఉండిపోయిన కొడుకుని పలకరించింది నల్లమ్మ చింపిరి ముఖంలో కనిపిస్తున్న మార్పు ఇట్టే పసికట్టి గాబరాపడుతూ

"ఏట్రా.. కూడు తిన్నావా.. నేదంటే.. పలకవేట్రా... ఎర్రెదవ... బళ్ళోకెల్లావా.. అయ్యోరు గాని కూకలేసిన్రా.. ఏందిరా...' చింపిరయ్య ఏడుపు మరి ఆపుకోలేక అమ్మకాళ్లకు చుట్టుకుని బావురు మన్నాడు.

"ఏట్రా.. కొడకా... ఏమైనాదిరా... ఏట్రా... ఆ ఏడుపు... సెప్పరా... సెనెదవా...!" నల్లమ్మ కొడుకుని దగ్గరకు లాక్కుని తలనిమురుతూ అడిగింది కంగారుగా.

"అమ్మా.. అయ్యోరు... అయ్యోరేం..." అని ఎక్కిళ్ళు పెడుతున్న చింపిరి మనసులో తాను స్పష్టంగా చూసిన అయ్యోరి రూపం కళ్లోలపడుస్తూ కనిపిస్తోంది బిక్కచిక్కిన శరీరం. వంటిమీద చిరిగిన పాతగావంచా, వీపుకు అంటుకుని ఉన్న ముడతలు తేలిన పొట్టమీదకు భుజం మీంచి వదులుగా వ్రేలాడుతున్న యజ్ఞోపవీతం— చూపుల గంభీరత మాటున తొంగిచూస్తున్న దైన్యం... లోతైన కళ్లలో అణిగి దాగి ఉన్న ఆకలి... అయ్యోరి రహస్యాలంతా అర్థమైపోయిన వాడి గుండె ఆర్ద్రమైపోయింది ఆపుకోలేని దుఃఖంతో కదిలిపోతున్నాడు

"ఏట్రా... ఏమైనాదిరా అయ్యోరికి... సెప్పి సావరా... ఎదవనాయాల" చింపిరి అంతగా ఏడవటం ఇంతవరకు చూసెరుగని ఆ తల్లి ఆవేదనతో వాడ్ని గుండెల కదుముకుంటూ అడగ్గా, అడగ్గా.... ఏడుపు ఆపుకుని

"అమ్మా... అయ్యోరు అయ్యోరు కూడా సిరిగిన గుడ్డలేసుకుంతన్నారె. అయ్యోరియ్యాల కూడే తిన్లేదేమ్మ.... మన్లాగ మంచీల్లే తాగేత్తన్నారే... అయ్యోరు.." వింటున్న నల్లమ్మ నిశ్చేష్టురాలై— అట్టే నిలబడిపోయింది ఆ పేద తల్లి గుండెల్లో ఏదో బరువు పడినట్లైంది 'పెద్దోరికెక్కాడ కట్టాలే పాపం...!' అనుకుని నిట్టూర్చింది కన్నీటితో తడిసి ముద్దైన కొడుకు ముఖాన్ని చిరిగిన కొంగుతో తుడుస్తూ "ఆరు పెద్దోరు... ఏటి సేగలంరా సింప్రా మనం వారికి! సదూ సెప్పినందుకు పైసలుకూడా ఈలేంగంద!" అంది కన్నీరు ఆపుకుంటూ.

"అయ్యోరు నన్ను బాగా సదూకోమన్నారే మ్మా... నే సదూకుంతేనే ఆరికె సంతోసంగా ఉంటదన్నారే" ఆగని కన్నీరు చిన్న చేతుల్తో మళ్ళీ మళ్ళీ తుడుచుకుంటూ చెప్పాడు చింపిరి.

●